రెండు నెలల కథ

# అంతరంగాలు

డా॥ పోట్లూరి

జీవిత గమనం ఓ చదరంగం ఆట. మనిషి ఆలోచనలూ- వాటి ఆచరణా రైలుపట్టాల్లా సమాంతర మార్గంలో సాగుతూంటాయేగాని చేరువవడం, సఫలమవడం చాలా అరుదు. ఎన్నో కష్టాలనుభవించి, ఆదర్శాలకు నిలిచి, సంఘం ఆగ్రహానికి గురై, భీతి చెందక మేరు పర్వతంలా నిలబడి, సంసార సాగరాన్ని ఈదే ప్రయత్నంలో భయవిహ్వాలుణ్ణి చేసే భీకర ఉత్తుంగ తరంగాల తాకిడి. అది శాంతించిందనుకునే లోపుగానే పెను తుఫాను. సాగరుడు వికృత విన్యాసాలు చేసినట్లు మానవుని జీవితం- వ్యక్తుల స్వార్థం, వ్యక్తిత్వాల సంఘర్షణ- విచిత్ర పరిణామాల సంగమం. మంచితనం మూర్తీభవించినా, మానవత్వం మరుగుపడి, స్వార్థం నాట్యం చేసే వ్యక్తుల స్వగతాలకు స్వాగతం పలుకుతూ...

## వధువు

కిటికీ దగ్గరకొచ్చి తొంగిచూచాను పెరట్లోకి. మా మేనత్త ఎవరితోనో బిగ్గరగా మాట్లాడుతున్నది. ఆమె కట్టుకున్న ఆకుపచ్చని జరీ అంచు చీరె, దానికి వున్న ఎర్ర అంచు- పగటి కాంతిలో సైతం కరవొచ్చినట్లు ముచ్చట గొల్పుతోంది.

''వివాహాలనేవి ఆ లోకంలో ఎప్పుడో లిఖితమైపోయే వుంటాయి'' అంటోంది మేనత్త.

నా జీవితంలో నూతన వెలుగు ప్రవేశించి ప్రభావితం కానున్నది రేపటినుంచే. ఆ తలపు రావడంతోనే ఎన లేని సిగ్గు వేసింది. గబగబా నా గదిలోకి పరుగెత్తుకు వెళ్లి అద్దం ముందు నిలబడ్డాను. నా ప్రతిబింబం నన్ను చూసి 'నా శుభాభివందనలందుకో' అన్నట్లు చిరునవ్వు చిద్విలాసం చేసిందా ప్రతిమ పెదవులపై. నా చెక్కిళ్లు కెంపులైనాయి.

నా పెళ్లి.. రేపే.. ఆ ఊహ.. అబ్బ..! తియ్యని కల లెన్నో నా మస్తిష్కంలో మెసలసాగినై. నా జీవిత భాగ స్వామి పెళ్లి చూపులన్నప్పుడు చూసిన రూపాన్ని ఊహించుకోసాగాను. మనిషి మెలికలు తిరిగిన కండ కలిగిన శరీరం, ఎప్పుడూ చిరునవ్వు ప్రస్ఫుటమయ్యే మోము, ఉంగరాలు తిరిగిన జుట్టు, ఆర్ద్రతను వ్యక్తం చేసే నయనాలు.. ఎన్నోరోజుల క్రితం చూసినా, ఇప్పుడే చూసినట్లు.. అనుభూతి!

ఆయన అందచందాలతో సామాన్యుల కన్న మించే అందంగా వుంటారని చెప్పవచ్చు. ఇలా ఊహల్లో తేలి పోతూ వెళ్లి మంచం మీద పడుకుని నిద్ర పట్టక దొర్లు తున్న తరుణంలో నా గది తలుపులు కొట్టిన శబ్దం విని పించింది. దిగ్గున లేచి వెళ్లి తలుపు తీశాను. ఎదు రుగా మా నాన్న లోపలకొచ్చారు.

''ఏం నాన్నగారూ!''


''ఇంకా మేల్కొనే వున్నావామ్మా? పొద్దుపోయినా నిద్రపోలేదా?''

''నిద్ర రావడంలేదు''

''అవునమ్మా.. అవును. నిద్రరాదు.. నిజమే. చూడమ్మా.. చిన్నప్పట్నుంచి ఎంతో అల్లారుము ద్దుగా, కంటిపాపలా పెంచాను. ఎదడిగితే అది నెరవే ర్చాను.''

''అవును నాన్నగారూ... కానీ అవన్నీ ఇప్పుడు...''

''ఏముందమ్మా... ఈ కాసేపు గడిచిపోతే, రేపు ఈపాటికి నువ్వు వేరే ఇంటికి చెందిపోతావు. రేప ట్నుంచి నీకూ ఈ ఇంటికీ వున్న అనుబంధం పలచబ డిపోతుంది. ఇంతకాలం ఏ ఇంట్లో గారాబుపట్టిగా పెరిగావో, అది నీది కాదమ్మా.''



''నాన్నగారూ''

''ఇకనుంచి నీ భాగస్వామే నీ స్వామి. అతనితో జీవితాన్ని శృతిపేయంగా గడుపుతూ, పుట్టింటి ప్రతిష్టనూ, కన్నతండ్రి గౌరవాన్ని కాపా డమ్మా.''

''అలాగే నాన్నగారూ... నావల్ల ఎవరికీ ఏవిధమైన బాధా కలక్కుండా ప్రయత్నిస్తాను. మీ గౌరవాన్ని కాపా డుతాను'' అని అంటుంటే పెదవులెందుకో వణి కాయి.


''పుట్టింటి గౌరవాన్ని కాపాడి, పుట్టింటి వారి ప్రతిష్ట నిలబెడితే చాలమ్మా. ఇదంతా ఎందుకు చెబుతున్నా నంటే, ఇప్పుడు నీవున్న వయసు ఆలోచనలకన్నా, ఆవేశానికి లోనయ్యే వయసు. సహనాన్ని చెంతకు రానీ యని వయసు. అందుకే తండ్రిగా నేను చెబుతు న్నాను తల్లీ. ఆయన.. శేఖర్.. అతనే నీ దేవుడు, నీ పోషకుడు, నీ భాగస్వామి, నీ భర్త, నీ సర్వస్వం అతడే. అతనంటే ఎంతో వినయ విధేయతలతో వుండాలి. అతని మాటే నీకు శిరోధార్యం కావాలి. అతని అడుగులకు మడుగులొత్తే సహచరిణివి కావాలి.''

''నాన్నగారూ''

''అవునమ్మా... నువ్వలా సంచరించగలవనే విశ్వాసం తండ్రిగా నాకుంది. కానీ నీ భర్తను గురించి కూడా చెప్పాలి. ఆయనొక మనిషి. ఏవో లోపాలుం డొచ్చు. మనిషిలో లోపాలను వెదికే ప్రయత్నం చేస్తేనే ప్రమాదం. మనిషిలో మంచితనాన్ని, గొప్పదనాన్ని

గుర్తించి గౌరవించడం చేయాలమ్మా. అది చేయగలిగితే నీ జీవితం మూడు పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. నీవు నీ భర్తపట్ల ఎట్లా సంచరిస్తావో, అట్లా ఆయన నీపట్ల ప్రవర్తించకపోవచ్చు. అయినా, నువ్వు సర్దుకుపోవాలి.. నువ్వే సర్దుకుపోవాలమ్మా.. మీ అమ్మే బ్రతికున్నట్లయితే ఇంకెంత ఇదిగా నిన్ను పెంచేదో. కానీ నా దురదృష్టం కొద్దీ నువ్వు పసికందుగా వున్నప్పుడే నన్నన్యాయం చేసి వెళ్లిపోయింది.''

నాన్నగారి కళ్లలో అశ్రువులు తారాడాయి. నా కళ్లూ జలాశయాలయ్యాయి.




''అమ్మ లేనిలోటు నాకేం చేశారు నాన్నగారూ?''

''అవునమ్మా... నేను నాన్నను, అమ్మను కాను. ఎంత ప్రయత్నించినా తండ్రి తల్లి కాలేడమ్మా. తల్లి స్థానం మరొకరు ఆక్రమించలేరు. ఆక్రమించినా- ఆ అనురాగం, తల్లి ప్రేమానురాగాలకు సరితూగదు.''

''నాన్నగారూ వూరుకోండి, మీరు కంట తడిబెడితే నేను భరించలేను.''

''అలాగే... ఇవి విషాదాశ్రువులు కావు. ఇవి ఆనంద భాష్పాలు. సరేనమ్మా, చాలా ప్రొద్దుపోయింది. ఇక పడుకోమ్మా'' అని మా నాన్నగారు నా గదినుండి వెళ్లి పోయారు.

చిన్నప్పటినుంచి ఎంతో మమతానుబంధం పెనవేసుకు పెరిగిన ఈ ఇంటిని విడిచి వెళ్లిపోవడం ఎంతో బాధాకరం. అయినా ఆడపిల్లల అప్పగింతలు ఎప్పటికైనా తప్పవు.

### నాన్న

వివాహ మహోత్సవం ప్రారంభమైంది. ఆహ్వానితులతో పెళ్లి పందిరంతా కిటకిటలాడుతోంది. పురోహితుల మంత్రాలు, మంగళతూర్య ధ్వనులు, పందిరిలో ఆహూతుల సంభాషణలు...

మంగళ సూత్రధారణ అయిపోయింది.

తలంబ్రాలు జారి కట్టుకున్న దుస్తుల్ని పసుపురంగులో ముంచేశాయి. వధూవరులిద్దరూ నావద్దకు వచ్చి నా పాదాలు తాకి కళ్లకద్దుకున్నారు. వినమ్రతతో, వాళ్ల దాంపత్యం అలాగే కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించాను. ఆశీర్వదిస్తుండగా కళ్లనిండా నీళ్లు నిలిచాయి. అక్కడ వుండలేక ప్రక్కకు వెళ్లి కళ్లు తుడుచుకుంటుంటే ఎవరో వెనుక నుంచి చెయ్యి భుజం మీద వేశారు. నా స్నేహితుడు సుదర్శనంగారు.

''ఊరుకో... ఈ తరుణంలో కంటతడి పెట్టుకోవచ్చునా?''

''ఏడవటంలేదు సుదర్శనం, ఆనందం పట్టలేక...''

''నిజంగా నువ్వు చాలా అదృష్టవంతుడివే. ఎలా చేస్తానో, ఎలా చేస్తానో, ఎవరి చేతుల్లో పెడతానో అని ఎన్నోసార్లు వాపోయావు. ఎల్లాగైతేం చక్కటి సంబంధం తీసుకొచ్చావు. పెళ్లి అయిపోయింది... కంగ్రాచ్యులేషన్స్...''

''థాంక్యూ'' అన్నాను.

''ఏం చేస్తుంటాడు అల్లుడు?''

అల్లుడు పనిచేస్తున్న కంపెనీ పేరు చెప్పాడు.

''అకౌంటెంటుగా పనిచేస్తున్నాడు. ఒక్కడే కొడుకు. తల్లి తప్ప ఇంకెవరూ లేరు.''

''ఆస్తిపాస్తులేమైనా?'' ప్రశ్నించాడు మిత్రుడు.

''అన్నవస్త్రాలకు లోటులేదు.''

''కట్నం ఎంతిచ్చావు?''

''కట్నం వాళ్లడగలేదు. ఇంత ఇస్తానని నేనూ అనలేదు. యాభైవేలు ఖర్చుపెట్టి నగానట్రా చేయించారు వాళ్ల అమ్మాయికి. నాకున్నదల్లా ఒక్కగాను ఒక్క బిడ్డ. నేనుమాత్రం ఈ వున్నదంతా అల్లుడి పేర వ్రాసిచ్చేద్దామనుకుంటున్నాను. కాని వాళ్లమ్మగారు మాత్రం తొందరెందుకు, తర్వాతెప్పుడో వ్రాసివ్వచ్చునులే అంటోంది. ఏం చేయడానికి పాలుపోక వూరుకున్నాను. మా అమ్మాయికి ఇలాంటి భర్త, ఉత్తమురాలైన అత్తగారు దొరకడం నిజంగా అదృష్టమే. నా ఆనందం అందుకే.''

''నిజమే మంచి సంబంధం. ఎంతో అదృష్టముంటేగాని దొరకదు'' అంటూ మా స్నేహితుడు సుదర్శనం కూడా నా ఆనందాన్ని పంచుకున్నాడు. అంతలో నా మేనల్లుడు హడావిడిగా పరుగెత్తుకొచ్చాడు. నాదగ్గరకు వచ్చి ''డబ్బివ్వు బజారుకెళ్లిరావాలి'' అన్నాడు.

''డబ్బుతీసి వాడికిచ్చాను. ఇంకా అక్కడ పెళ్లివారికి కావలసిన ఏర్పాట్లన్నీ చూడవలసిందని పురమాయించాను.

పెళ్లి సందడి ముగిసింది. బంధుమిత్రులంతా ఎక్కడివారక్కడ వెళ్లిపోతున్నారు. జీవితంలో మళ్లీ నేను ఒంటరివాణ్ణయ్యాను. నా జీవితంలో ఎక్కువ కాలం ఒంటరిగానే గడిచిపోయింది. నా భార్యతో కూడా నేనెక్కువ కాలం గడిపే అవకాశం లేకపోయింది. పై చదువుల కోసమని, మావాళ్లందరిని వదిలిపెట్టి విదేశాలకు వెళ్లాను. తరువాత ఎక్కడో చాలా దూరాన ఉద్యోగం



## ఇంకానయం

''నాకు పదిమంది పిల్లలు కానీ ఇపుడే తెలుసుకు న్నాను మావారికి నా మీద ప్రేమ లేదని.'' అని చెప్పింది ఆండాళు.
''ఇంకా నయం ప్రేమ కూడ ఉంటే ఎంతమందో కదా!'' ఆశ్చర్యపోయింది కామాక్షి.

## గుడి

''నువ్వు అమ్మాయిలతో ప్రేమ మాటలు గుడిలో పల చెబుతాంవేంట్రా'' అడిగాడు చిదానందం.
''గుడిలోపల అయితే కాలికి చెప్పులుండవుగ దరా.'' చెప్పాడు బ్రహ్మానందం.


## సైటు

''నిన్న పెళ్ళిచూపులకెళ్ళానా! ఆ అమ్మాయికి నేను నచ్చానట'' ఆనందంగా చెప్పాడు ఆనందం.
''కొంపదీసి ఆ అమ్మాయికి సైటు లేదుకదా?'' అనుమానపడ్డాడు స్నేహితుడు.

## ఒకసారి

''ఒరే తారాశ్రీకి అందాల పోటీలోను, కురూపి పోటీలోను అవార్డు ఎలా వచ్చిందిరా?'' అడిగాడు సందేహరావు.
''ఏవుంది మేకప్‌లో ఒకసారి, మేకప్ లేకుండా ఒక సారి పోటీలో పాల్గొని ఉంటుంది.'' చెప్పాడు భీమారావు.

- మదన్




అవడం వలన మావాళ్లందరికి దూరంగా ఒంటరిగానే వుండేవాణ్ణి. కాలం గడిపాను. ఆ తరువాత నేను నావా ళ్లందరికి సాంఘికంగా ఎడమైపోవలసి వచ్చింది. ఎందుచేతనంటే నేను వర్ణాంతర వివాహం చేసుకొ న్నాను. ఆ వివాహాన్ని మావాళ్లెవరూ అంగీకరించలేదు. కాని నాకు అనురాగవతియైన ఇల్లాలు దొరికింది. అదే నాకు మహా అదృష్టం అనుకున్నాను. కాని అదీ గగన కుసుమమైపోయింది. రెండేళ్ల బిడ్డను నాకొదిలి తను శాశ్వతంగా కన్నుమూసింది. నా బిడ్డ కమలకు తల్లి లేదు. మళ్లీ పెళ్లి చేసుకున్నా, ఆవిడ సవతి కాగలుగు తుందేగాని కన్నతల్లి కాలేదు. మా అనురాగానికి ప్రతి రూపంగా జన్మించిన కమలకు నేనే తల్లిని కావాలనుకు న్నాను. కనుకనే మళ్లీ పెళ్లి అనే ఆలోచనకి తావీయ లేదు. నాటినుంచీ నా బిడ్డే నా ఆస్తి అనుకున్నాను. నా బిడ్డను చక్కగా పెంచి పెద్ద చేయడమే నా ప్రథమ కర్త వ్యంగా భావించాను.

నా భార్య మరణించాక నా అక్కగారు మా ఇంటికొ చ్చింది మా బావగారు పోవటం వలన. తనకొక కొడుకు. చిన్నవాడే. ఆస్తిపాస్తులంటూ లేవు. కనుక తమ్ముడూ అంటూ వచ్చిన తోబుట్టువుకు నా ఇంట్లోనే వుండమని ఆశ్రయమిచ్చాను. మా అమ్మాయినీ, వాళ్ల అబ్బాయినీ- ఇద్దరినీ చదువులకు పంపించాను. మా అమ్మాయిని తన కొడుక్కి చేసుకోవాలన్న కోర్కె మా అక్కకున్నట్లు నేను గమనించాను. అయినా నా కూతుర్ని ఇవ్వనని మాత్రం ఖండితంగా తెగించి నానో టితో ఎప్పుడూ అనలేదు. కాని ఎప్పుడూ పెళ్లి మాట లొస్తూండేవి. వచ్చినప్పుడల్లా నా కూతుర్ని తన కొడు క్కిమ్మన్న భావాన్ని సూచించి, ఏ మాటా తెగించి చెప్ప వలసిందని ఒత్తిడి చేస్తే- ఆ సంగతి ఇప్పుడే చెప్ప లేను. అయినా అది నా చిట్టితల్లి కమల- వయసొ చ్చాక తనకు తానుగా నిర్ణయించుకోవలసిన విషయం'' అన్నాను.

బియస్సీ పరీక్షల్లో నా మేనల్లుడు పరీక్ష తప్పితే మా అమ్మాయి ఫస్టుక్లాసులో ప్యాసైంది. ఇంకా పై చదువు లకు వెళ్లాలని మా అమ్మాయికెంతో కుతూహలంగా వుండేది. దానికి నేనభ్యంతరం చెప్పాను. ఇక పెళ్లి గురించి ఆలోచించి వైవాహిక జీవితంలో స్థిరపడమని చెప్పాను. మొదట్లో నా మాటను పాటించడానికి నిరాక రించింది. కాని ''నాకు గుండె నొప్పి, బలహీ నత అనేవి వుండటం వలన ఏ క్షణాన రాలి పోతానో, నేను రాలి పోయే ముందుగానే నీ పెళ్లి కళ్లారా చూడాలని నా కోర్కె తల్లీ!'' అంటూ సానున యంగా చెప్పేసరికి తన సంకల్పాన్ని విరమించు కొంది. నా అభిలాష నెరవేరేందుకు అంగీకరించింది. నా మేనల్లుడుని చేసు కోవడం నాకు అంగీకారం కానిమాట ఎలాగూ వుండనే వుంది. నామాట అలా వుంచి, మా అమ్మాయికే ఇష్టం లేదు. అందువలన బయట సంబంధం వెదకక తప్ప లేదు.

నా ఆస్తంతటినీ మా అమ్మాయికీ, అల్లుడికీ ఇచ్చేస్తా నన్న విషయం వెల్లడించేసరికి మా అక్కకు మనస్తాపం కలిగింది. కలగటమేకాదు నన్ను ద్వేషించడం కూడా ప్రారంభించింది. నా వెనుకనే గొణుగుతుండేది, దేని మీదనో పెట్టి. అయినా నేను అవేవీ ఖాతరు చెయ్యా లేదు.

నవ దంపతులిద్దరూ వెళ్లిపోతుంటే ప్లాటుఫారం మీద నుంచుని వాళ్లకు వీడ్కోలిచ్చాను.

''మీరేం దిగులు పెట్టుకోకండి మామగారు. ప్రతి రెండేసి నెలలకు మేము వచ్చిపోతుంటాము'' అంటూ మా అల్లుడు చెప్పిన మాటలు నాకెంతో వూరట కలిగిం చాయి.

రైలు కదిలి వెళ్లిపోయింది.

నేను ఇంట్లో ఒంటరివాణ్ణి. మా అక్క గుడికని వెళ్లింది. కాని నేనెక్కడికి వెళ్లగలను? నేను ఒంటరివాణ్ణి కదా...

### అక్క

మా తమ్ముడు పిలవడం వినిపించి చదివే ఉత్తరం మడిచి డ్రాయరు సొరుగులో పెట్టేశాను. ఒకప్పుడు అక్కా అని పిలుస్తుంటే ఎంతో ఆత్మీయత ననుభవించే దాన్ని. కాని ఇప్పుడు ఆ పిలుపులో ఆత్మీయతకు బదులు బాకులు నాటినట్లు బాధ కనిపిస్తోంది. మా తమ్ముడి ఆస్తి పంచుకునే అర్హత నాకు లేదట గాని, వాడికి సేవాశుశ్రూషలు చేయడానికి మాత్రం నేనే కావా లట. అందుకు తగుదునట. నేనొట్టి అమాయకురాలి నట. అయినా నాలో స్వార్థం కరుడు కట్టుకున్నదట. ఎంత వ్యధ చెందానో ఎవరికి తెలుసు? నేనేదో కోరిక కోరడం తప్పా? నన్నో రెండో పెళ్లివాడికిచ్చి కట్టారు. రఘు భూమి మీద పడ్డాక ఆయన నన్ను, నా బిడ్డను- చచ్చిన గొడ్డును పీక్కుతినే రాబందుల్లాంటి అప్పులవా ళ్లకు మమ్మల్ని వదిలేసి ఆయన దారిని ఆయన పోయారు. మరి వేరే దిక్కులేక, ఏ తెరువూ లేకనే, తమ్ముడి పంచన చేరాను. నేను నా తమ్ముడింటికి వచ్చే నాటికి కమల యేణ్ణార్థం పిల్ల. నిజంగా నా తమ్ముడి ఆస్తికే ఆపేక్ష పడిందాన్నయితే, వచ్చిన కొత్తలోనే ఆ పసికందును ఏ విషమో పెట్టి చంపేసి వుండేదాన్ని. అలాకాక నా తమ్ముడు, నా మేనకోడలు అనుకుని కంటికి రెప్పలా కాచినందున ఇన్నాళ్లు ఇంటిపట్టున వుండి, చేయరాని ఊడిగం చేసినందుకు ఇవ్వాల్టిరో జున నా తమ్ముడు నాకిచ్చే బహుమానం-

''స్వార్థంతో నేను మాట్లాడానట. దురాశ నాకు పనికి రాదట. నాకు దురాశ వున్నదో, నిజంగా విశాల భావా లున్నాయో- నన్నర్థం చేసుకునే శక్తి అసలు నా తమ్ము డికిగాని, నా తమ్ముడికి వంతపలికి నాపై ఆరోపణలు

చేసే ఆ పెద్దమనుషులకిగాని వుందా అని? ఏదో నా చేతుల్లో పెరిగిన కమల నాకు కోడలైతే, అత్తనైనా తల్లిగా పెంచిన నాదగ్గరే కమల బాగా సుఖపడుతుం దన్న ఇంగిత జ్ఞానం లేకపోయింది. కమల నా కోడలైతే, అటు నా కొడుక్కి చక్కని ఇల్లాలు, నాకు ఎరగని పిల్ల కన్న, ఎరిగిన పిల్లయితే సుఖం... నా తమ్ముడికీ సుఖం... ఇన్నీ ఆలోచించి- నా కొడుక్కి నీ పిల్లను చెయ్యరా తమ్ముడూ అని అడగటం అపరాధం అయి పోయిందాయె, నా స్వార్థమయిపోయే. అలాటి కోరిక కోరే అర్హత నాకు లేదా? పెళ్లి సంబంధం అడగటానికి కావలసిన అర్హత ఆస్తిపాస్తులేగాని, అభిమానం తగదా? అవున్లే మరి! అంతస్థులపై వున్నవారికి వుండే ఆలోచనలే అవి!

మా అబ్బాయి మన్మథుడి లాంటి అందగాడు కాకపో వచ్చు. అయినా కురూపేం కాడు. మంచీ మర్యాదలు తెలిసి మసలుకునే స్వభావం వుంది. మంచికెప్పుడూ విశ్వాసపాత్రుడే. కమలను పెళ్లాంగా పొందటానికి వాడి కున్న ఈ అర్హతలు సరిపోవా అంట? అయినా ఆ బాబూ కూతుళ్లిద్దరూ మమ్మల్నెప్పుడూ చులకనగానే చూసేవారు. నా కొడుకంటే ఎప్పుడూ నిర్లక్ష్యంగా వుండే వారు. మేమూ వాళ్లింట్లో వుంటుంటే, ఏదో రక్తస్పర్శ గల బంధువులు అన్న భావం వాళ్లలో వుండేది కాదు. ఏదో దిక్కులేనివాళ్లు పంచన చేరితే కాకులకు కనిక రించి నాలుగు ఎంగిలి మెతుకులు వేసినట్లు, దయద లచి మమ్మల్ని పోషిస్తున్నట్లుగా భావించేవారు. నా తమ్ముడింట్లో అడుగుపెట్టిన క్షణం నుంచీ, కమలను నా మేనకోడలుగా, నాకు కోడల్ని చేసుకోవాలనే ఆకాం క్షతోనే అల్లారుముద్దుగా పెంచాను. కానీ వాళ్లు నా అభి లాషను చంపేశారు. అయినా, వాళ్లు కమలకు శేఖర్‌తో పెళ్లి ఖాయం చేసుకున్నా నేను ఒర్పు పట్టి వూరుకు న్నాను...

నా తమ్ముడు పిలుపు విని, వాడి గదిలోకి వెళ్లాను. మనిషి మంచం మీద పడుకుని మూల్గుతూనే వున్నాడు. జ్వరం తగ్గుముఖం పట్టే సూచనలు ఏమీ లేవు.

''అక్కా... కమల దగ్గర నుంచి ఉత్తరమేం రాలే దుగా!''

''ఊహు! నాకు తెలుసురా తమ్ముడూ... కమల ఉత్తరం వ్రాస్తుందన్న పిచ్చి నీకింకా పోలేదాయె. తన ఉత్తరం కోసం నువ్వు ఎంతగా కళ్లు కాయలు కాచేలా నిరీక్షిస్తున్నావో ఆ సంగతి కమల అసలు ఆలోచిస్తుం దంటావా? పిచ్చిపిల్ల... పెనిమిటి రాకతో తండ్రిని మర చిపోయింది. మొగుడింటికి వెళ్లేసరికి, అష్టకష్టాలూ పడి పెంచిన తల్లిదండ్రుల్ని మరచిపోయే ఆడపిల్లల్లో కమల కూడా ఒకతేరా నాయనా! అంటూ నా కడుపులో రగిలే ద్వేషాగ్ని నా తమ్ముడిలో కూడా ఆ మంట రేగేలా చెయ్యాలని ఒక పుల్ల వెలిగించే యత్నం చేశాను.

''లేదక్కా... లేదు. నా కమల అలా ఎన్నటికీ నన్ను మరచిపోదు. పోనీలే తనైనా సుఖంగా వుంటే చాలు...'' అన్నాడు నా తమ్ముడు. అయినా వాడు ఏదో అనుమానిస్తున్నట్లుగా నా కళ్లలోకి చూశాడు.

''అక్కా... కమలకు నేనెన్ని ఉత్తరాలు వ్రాశానో చూశావా? కానీ ఒక్కదానికీ కూడా జవాబివ్వలేదు!'' అంటూ మానసిక క్షోభతో దహించుకుపోతూ అన్నాడు. వాడి కళ్లు నీటి కడవలయ్యాయి. వాడి స్థితిని చూసేస రికి నా గుండె తరుక్కుపోయింది. ఎంత కష్టమయినా, వాడంటే నాకెంతో అభిమానమే. అందువల్ల ఇక అక్కడ వుండలేక నా గదిలోకి వెళ్లిపోయి డ్రాయరు సొరుగు లోంచి కమల వ్రాసిన ఆ ఉత్తరం తీసి మళ్లీ ఒకసారి చదువుకున్నాను!

''నాన్నగారూ,

క్షేమం. మీరు క్షేమమని భావిస్తాను. మీ నుంచి ఉత్తరాలు రావటంలేదు. ఎందుకనో తెలియడంలేదు. నాకెందుకో చాలా బెంగగా వుంది. ఉత్తరం వ్రాసే వ్యవధే లేదా నాన్నగారూ? దయచేసి మీ ఆరోగ్యం ఎలా వున్నదీ ఒక్క మాటయినా వ్రాయండి నాన్నా. ఆ ఆస్తిని మీ అల్లుడుగారు తన పేరుకు మార్పించు కోవాలని తాపత్రయ పడుతున్నారు. నన్ను తొందర పెట్టుతున్నారు. చాలా వొత్తిడి చేస్తున్నారు. కనుక, ఒకసారి మీరు వచ్చివెళ్లండి నాన్నా. అన్ని విషయాలూ ఇక్కడే మాట్లాడుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవచ్చును. మీ రాకకై నిరీక్షిస్తుంటాను.''

ఇట్లు
మీ ప్రియమైన కుమార్తె,
కమల.

''ఆస్తి వ్రాయించుకోడానికి ఆత్రుత ఎందు కుండదు? హు!! చేదా ఏం? నిరీక్షిస్తూ వుండండి'' అని గొణుక్కుంటూ ఉత్తరం మళ్లీ మడి చేసి, డ్రాయరులోనే పెట్టేశాను.

ఇప్పుడు నా మనసు కాస్త తేలిక పడ్డట్లయింది. ఓ కప్పు కాఫీ కలుపుకొని త్రాగాను. త్రాగుతూ అనుకున్నాను ''నన్ను యింత హీనంగా చూసి నందుకు, ఆ తండ్రీ కూతుళ్లకు తగిన శాస్తి జరగవలసిందేనని.''

### వరుడు

ఎంతో హాయిగా వుంది. సీసా ఖాళీ చేసి, తిన్నగా ఎదురుగా వున్న అప్సర స లాంటి అమ్మాయి దగ్గరకు తూలుతూ నడుస్తూ వెళ్లి దాని చేతుల్లో వాలిపోయాను. కాని తెల్ల వారేటప్పటికి చుట్టు అమర్చుకున్న ఆనందం కాస్త హరిం చుకు పోయింది. అం దువల్ల యింటికెవె ళ్లాను. మళ్లీ ఆ సుంద రాంగి గది వెదు క్కుంటూ చేరుకున్నాను. నా దగ్గరున్న

## మంటలు!

ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో మైకేల్ డాక్రీ అనే 19 సం. రాల యువకుడు అగ్నిమాపక దళంలో వాలంటీ రుగా ఉన్నాడు. అతను తరుచుగా పెద్దమంటలను పుట్టించి, వాటిని సమర్థవంతంగా ఆర్పి జనంచేత అభినందనలు అందుకొంటున్నాడు. ఇది అగ్నిమా పక దళంవారు చూసి డాక్రీని తీసుకువెళ్లి ఊచల వెనక కూర్చోపెట్టారు. ఇప్పుడు గుండెల్లో మంటతో కుములుతున్నాడు డాక్రీ.


## పూబంతుల బంతి ఆట!

మనదేశంలోని అతి పేరు పొందిన ఫుట్‌బాల్ క్లబ్ మోహన్‌బాగాన్. సదరు క్లబ్‌వారు ఈమధ్య మహిళ లకు కూడా తమ ఫుట్‌బాల్ క్లబ్‌లో స్థానం ఇస్తున్నా మంటూ ప్రకటించారు! జాలీ ముఖర్జీ అనే ఆమె మెంబర్‌గా ఆ క్లబ్‌లో జేరింది. ఇంకా అనేకమంది యువతులు క్యూలో నిలబడ్డారు సభ్యులుగా జేరడా నికి. ఎలాగైనా యువతులు ఫుట్‌బాల్ ఆడుతుంటే, చూడడం ఓ ముచ్చటగా ఉంటుంది- అవునా?


## సగం ఫీజు!

కెన్యాలోని ఒక డ్యాక్టరు ఓ బాలిక చెవిలో నుంచి ఓ పెద్దగింజను బయటకు తీసి, ఆ బాలికను బాధ నుంచి కాపాడాడు. ఆ పిల్ల తలిదండ్రులు డ్యాక్టర్‌కు సగం ఫీజే ఇచ్చారు. డ్యాక్టర్‌బాబుకు కోపం వచ్చి, తాను చెవిలో నుంచి తీసిన గింజను, ఆ బాలిక చెవి లోకి నెట్టేశాడు. కోపంతో, తల్లినీ తండ్రినీ పిల్లనూ- క్లినిక్ నుంచి గెంటేశాడు.

- కొడిమెల



## నవీన్ గొడవ




వడ్డే నవీన్ ఈమధ్య ఇన్‌డైరెక్ట్‌గా కె. రాఘవేంద్రరావు మీద ధ్వజమెత్తాడు. 'తనకు సబ్జెక్ట్ మీద అవగాహన లేకపోతే, ఈ విషయంలో అనుభవజ్ఞులయిన వ్యక్తులు తనకు సలహా ఇవ్వకుండా తన చేత రిస్క్ చేయించారని' అతడు ఆవేదన వ్యక్తం చేసాడు. అందుకే ఇక మీదట 'బాడ్ టెక్నీషియన్స్'తో చిత్రాలు నిర్మించననీ ప్రకటించేసాడు. 'లవ్‌స్టోరీ 1999' హిట్ అయివుంటే సమస్య లేదుగానీ, అది కాస్తా అట్టర్‌ఫ్లాపయి కూర్చోవటంతోనే ఈ సమస్య వచ్చి పడింది. అప్పట్లో 'అన్నమయ్య' లాంటి మంచి సబ్జెక్ట్ ఇచ్చి, హిట్ అందేలా చేసిన జె.కె. భారవి (రచయిత) మీద గుడ్డి నమ్మకంతో దర్శకేంద్రుడు అతడి సబ్జెక్ట్ తీసుకోవడమే కాదు, సెకండ్ యూనిట్ డైరెక్షన్ కూడా అతడి చేతనే చేయించాడుట. నవీన్‌కి కోపం రావడానికి అదీ ఒక కారణంలా ఉంది. ఎలా జరిగినా నష్టపోయింది నవీన్. అన్నట్లు నవీన్ ఇప్పటికే ఇద్దరు దర్శకులతో గొడవపడ్డాడు. ఒకరు ఇ.వి.వి. రెండు కె. రాఘవేంద్రరావు. మరి రేపు ఎవరో?!

- జె.వి. బాబు

సొమ్ములు... రోజురోజుకూ తగ్గిపోసాగాయి. అయినా నేను నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నాను. నా డబ్బంతా అమ్మాయిల కోసం, తాగుడు కోసం, ఆ ఆనందం కోసమే వినియోగించడం సాగిస్తున్నాను. రోజు రోజుకి చేతిలో డబ్బు హరించుకుపోతోంది. ఇక అప్పులు చెయ్యడం ప్రారంభించాను. మా నాన్నగారి డబ్బు, ఆ ఆస్తి అంతా మా అమ్మ పేరున ఉంది. నేనిలా పాడు చేస్తున్నానని మా అమ్మ కూడా– నా చేతికి ఒక్క చిల్లిగవ్వకూడా దక్కని విధంగా కట్టుదిట్టాలు చేసేసింది. కనుక యిక నాకు డబ్బు యిచ్చే వాళ్లే లేకపోయారు. మా అమ్మను డబ్బుకు వొత్తిడి చేసేవాణ్ణి. కాని ఏమీ ప్రయోజనం లేకపోయింది. కాని పెళ్లికి అంగీకరించేట్లయితే కావలసినంత ఆస్తి, డబ్బు నాకు వస్తాయని మా అమ్మ ఆశ పెట్టింది. అందుకే పెళ్లికి అంగీకరించాను. నిజమే... భలే ఆలోచన, పెళ్లి. బోలెడు డబ్బు... వెంటనే అంగీకరించేశాను. పిచ్చి అమ్మ. పెళ్లి చేసేస్తే నా వ్యసనాలన్నీ పోతాయని అనుకుంది మా అమ్మ. కాని నాకు కావలసినవి త్రాగుడు, అమ్మాయిలు అనీ, అందుకోసమే పెళ్లాడుతున్నాననీ మా అమ్మకు తెలియదు. కమలను పెళ్లాడాను. డబ్బు కోసమే పెళ్లాడాను. నేను ఆటలాడుకునే అమ్మాయిలతో పోల్చి చూసుకుంటే కమల నన్ను ఆకర్షించలేకపోయిందనే చెప్పాలి. బేరమాడాను. ఖరీదు చేశాను కమలను. కాని మా మామగారు పెళ్లప్పుడు తన ఆస్తినీ, బ్యాంకు ఎకౌంటునీ నా పేర ట్రాన్స్‌ఫరు చేయకపోవడంతో నాకెంతో నిరుత్సాహం కలిగింది. ఇక నాకు మిగిలిన ఒకే ఒక మార్గము కమలకు వాళ్ల నాన్నగారి దగ్గరకు పంపించి, ఆ ఆస్తిపాస్తులన్నీ నా పేర మార్చమని ఒత్తిడి చేయించడమే. ఇలా ఆలోచనలెన్నో మనసులో చెలరేగుతుంటే మనశ్శాంతి కోసమని, మరీ ఎక్కువ త్రాగడం తప్పనిసరి అయింది. అలా త్రాగి యింటికి బయలుదేరి వెళ్లాను.

### ఇల్లాలు

రైలెక్కాను. సెకండు క్లాసు కంపార్టుమెంటులో కూర్చున్నాను. ఆయన ప్లాటుఫారం మీదు నుంచున్నారు. ''నువ్వెందుకు వెళ్తున్నావో ఆ సంగతి మరచిపోకు'' అంటూ ఆయన మళ్లీ గుర్తు చేశారు. అంతలో ఎవరో ఒక యువతి వచ్చి ఆయనగార్ని పలకరించింది. ఇద్దరూ కలిసి క్యాంటీన్‌కు వెళ్లి కాఫీ తాగారు. తర్వాత ఆమెను పంపించేసి ఆయన మళ్లీ నా వద్దకు వచ్చారు. ఆ అమ్మాయితో ఆయన సరదాగా మాట్లాడుతుంటే నాకెంతో బాధనిపించింది. అంతలో గార్డు విజిల్ వేశాడు. బండి కదిలింది. పెళ్లయ్యాక, శోభనం నాటి రాత్రి, ఆయన నన్నభిమానించడం కన్నా నా డబ్బునే అభిమానిస్తున్నానంటూ చెప్పారు. అలా డబ్బుకే విలువ ఇచ్చే మనుష్యులంటే నాకెంతో అసహ్యం. ఆ తొలిరేయి నేనెప్పుడూ మరచిపోలేనేమో. ఒక భూతంలా నన్ను వెంటాడుతూనే వుంటుంది. ఆయన బాగా మత్తుగా త్రాగొచ్చారు. తూలి పడిపోబోతుంటే, పట్టుకొని గదిలోకి తీసుకొచ్చాను.




''నాన్నగారింటికి వెళ్లేందుకు సిద్ధంగా వున్నావా?'' అన్నారు. అలా ఎందుకడుగుతున్నారో నాకర్థంకాలేదు. బదులు చెప్పకుండ పూరుకుండిపోయాను.

''మీ నాన్నగారు వుత్తరం వ్రాశారు. కాని ఆ ఆస్తి వ్రాసివ్వడం గురించి అందులో ఒక్క మాట కూడా వ్రాయలేదు.'' అంటూ మా నాన్నగారు వ్రాసిన వుత్తరాన్ని నా చేతుల్లో పడవేశారు. వుత్తరం తీసి నేను చదవడం ప్రారంభించాను.

''చిరంజీవి సౌభాగ్యవతి కమలకు,

మీ నాన్న దీవించి వ్రాయునది. నీ వుత్తరం కొరకు నిరీక్షిస్తున్నాను. కానీ నీ దగ్గరనుంచి వుత్తరమే రాలేదు. నువ్వెందుకని వుత్తరాలు వ్రాయడం లేదో నాకర్థం కావడంలేదు. ఒకవేళ నువ్వు వ్రాస్తే అత్తయ్యా నా చేతికి అందకుండా చేస్తోందేమో! నేను కన్ను మూసేలోగా నిన్నొకసారి చూడాలని వుంది తల్లీ. సాధ్యమైనంత తొందరలో ఒకసారి వచ్చి వెళ్లమ్మా.''

ఇట్లు
మీనాన్న.

ఆ వుత్తరం మీద తేదీ చూస్తే ఎప్పుడో నెల రోజుల క్రితం వ్రాసిన వుత్తరం అది.

''మా నాన్నగారి దగ్గర నుంచి వచ్చిన వుత్తరాలన్నీ నాకిస్తున్నారా?'' అని మావారిని ప్రశ్నించాను.

''ఏమిటీ? నువ్వు మనిషివా? మృగానివా? నన్నే అనుమానిస్తున్నావా?'' అని చిరాకుగా బూట్లు గదిలో ఒక మూలకు విసిరేశారు. ఒక్క చిల్లుకానీ కట్నం తీసుకోకుండా నిన్ను పెళ్లి చేసుకున్నాను. మీ నాన్న తన యావదాస్తినీ నాకు రాసిస్తానని అన్నాడు. కానీ ఏదీ? అది ఎవరి పేరనో వ్రాసి, పుటుక్కున్న చావక ముందే, నువ్వు వెళ్లి– నా పేరున వ్రాయించు. తెలిసిందా? అంటూ నిప్పుల వర్షం కురిపించారు.

మా నాన్న ఆరోగ్యం మరింత క్షీణిస్తున్నదన్న విషయం తెలిసి ఎంతో కృంగిపోయాను. ఆయన ఆరోగ్యాన్ని గురించి నాకు ఆందోళన. కాని ఆయన పోతే ఆ ఆస్తి ఎవరు తన్నుకు పోతారోనని మావారి ఆందోళన.

ఆయన వెళ్లి రమ్మని ఒత్తిడి చేస్తే నేనేం మాట్లాడలేదు. ''నిన్నే... మాట్లాడవేం? బొమ్మలా నుంచుంటావేం?'' మీ పూరు వెళ్లటానికి సిద్ధమవ్వు. ఒక అరగంటలో బండి వుంది. అంటూ గబగబ ఆయన బయటకు వెళ్లిపోయి, మరో పావుగంటకల్లా సుడిగాలి వచ్చినట్లు టాక్సీ తీసుకొచ్చారు.

(ముగింపు వచ్చేనెల)